

## కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ వంటావార్పు

**రాయికోడ్ సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో శుక్రవారం వంటావార్పు నిరసన చేపట్టారు.

వివరాలు 2లో




శనివారం 05 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ మెదక్ పాఠశాల నందు

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- దేవకీవసుదేవులకు కుమారుడుగా చతుర్భుజుడైన స్వామి ఆవిర్భవించినరోజు.
- వారు స్వామి దివ్యమంగళ విగ్రహాన్ని చూసి స్వామిని స్తుతించారు.
- దాన్ని నారాయనతీర్థులవారు ఒక తరంగంలో చక్కగా చూపారు.



**మెదక్ (ప్రజాజ్యోతి)**

భావం దేవకీవసుదేవులు పరమానంద సాగరమగ్నులయి వినుతిస్తున్నారు.
మంగళస్వరూపా! శ్రీపతీ!
నీవు అపరిమిత జ్ఞానానంద స్వరూపుడవు.
సనకాదియోగులునూ, బ్రహ్మాదిదేవతలునూ నీ మహిమను కనలేరు.
అట్టివాడవు
మా గర్భాన ఈ చీకటింట ఉద యించడమేమి?
ఈ దివ్యకిరీటరత్న ప్రకాశమేమి?
ఈ పీతాంబర సుందర దివ్యమంగళ విగ్రహమేమి?
ఈ కౌస్తుభ వనమాలాలంకృత వక్షమేమి?
ఈ మకరకుండల ప్రభావిభావసిత కపోలమేమి?
ఈ కనుతామరల విలాసములేమి?
సకల దుష్ట తమస్సులను పారదోలు నీ దివ్యపుంజమేమి?
ఆశ్చర్యంగా ఉంది.

మిగతా 2 లో



# చదువుకు దారిచూపే దీపాలు.. ఉపాధ్యాయులు

## - భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులు

**ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం సెప్టెంబర్ 5**

ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయుడే. అక్షరాలు నేర్పడంతో పాటు ఆలోచించడం, ప్రశ్నించడం, సమాజాన్ని అర్థం చేసుకోవడం, మంచి పౌరుడిగా ఎదగడం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేది గురువే. అందుకే ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదు.. భావితరాల నిర్మాణానికి చేసే మహత్తర సేవ.దేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండో రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. విద్యకు, గురువులకు సమాజంలో ఉన్న గౌరవాన్ని చాటిచెప్పే రోజుగా ఈ దినోత్సవం నిలుస్తోంది.

మిగతా 2 లో



# శ్రీ సరస్వతీ శిశు మందిర్ మెదక్ పాఠశాల నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

### దీనులమైన మమ్ము గావుము.

భూమియందు గురుభక్తి విశేషంగల నారాయణతీర్థమునికి రక్షకుడవు కమ్ము.

తరంగం

మంగళాలయ మామవ దేవ
పంకజాసన భావిత భావ

1. దేవకీవసుదేవతనూజ
   దివ్యకిరీట దళితభవబీజ
   సర్వయోగివిచింత్యపదాబ్జ
   సంగతాఖిలసాధుసమాజ
2. అపరిమితానందబోధస్వరూప
   అతికరుణాకర కరధృతచాప
   కపటదైత్యహర ఖండితపాప
   కనకాంబరధర కలితకలాప
3. మకరకుండల కేయూరవిభూష
   మనసిజశతకోటి మంజులవేష
   వికచకమలసన్నిభ విపులాక్ష
   విమలహృదయ గోపాలరక్ష
4. కలిత శ్రీకౌస్తుభ కమనీయ కంఠ
   కరుణారసభర మిళిత వైకుంఠ
   పరిపాలయభువి భాగ్యవితరణ
   గురుభక్త నారాయణతీర్థ శరణ

### అవతారిక

ఇట్లు తదేకచిత్తంతో భగవంతుని దివ్యమంగళ విగ్రహాన్ని సేవించి,

కంసునివలన భయమునొందినవాడు గావున ఈ విధంగా విన్నవించుకొనుచున్నాడు వసుదేవుడు.

### శ్రియఃపతీ!

సర్వాంతర్యామివగు నీవు ఎఱుగనిది ఉన్నదా?

సర్వేశ్వరుదవగు నీవు దేవబ్రాహ్మణరక్ష ఎటులచేయనగునో? అది ఆనతిమ్ము.

మరియు మహా తపస్సంపన్నులగు మనీంద్రులకు గమ్యమైన నీ దివ్యరూపమును దర్శింప శక్తులముగాని మాకు,

అంగరంగ వైభవంగా మెదక్ పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రగా నిర్వహించడం జరిగింది చిన్నారులు కృష్ణా గోపిక వేషధారణలతో మెదక్ ను బృందావనంగా తలపించేలా మైమరిపించే చేశారు కృష్ణార్జునుల వేషధారణ భీముడు భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజా శివాజీ రాణి రుద్రమదేవి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో ఏకపాత్రాభినయం చేయడం జరిగింది. శిశు మందిర్ విద్యార్థిని



విద్యార్థులు కోలాటం చెక్కభజన జడ కొప్పు నృత్యాలు మరియు యోగా చాప్ చేసి అందరినీ ఆకట్టుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు జడ కొప్పు నృత్యం పాల్గొనడం జరిగింది. ఎంఈఓ శంకర్ ముఖ్య వక్తగా కవి భాను ప్రసాద్ వెంకట్ రామ్ రెడ్డి పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ బాను చందర్ పాఠశాల అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రవీందర్ దత్తు సుధాకర్ కమిటీ మెంబర్ పూర్వ విద్యార్థులు ప్రధానాచార్యులు ఆచార్యులు పోషకులు పాల్గొనడం జరిగింది..

# చదువుకు దారిచూపే దీపాలు.. ఉపాధ్యాయులు

మొదటిపేజీ తరువాయి




### మారుతున్న కాలానికి అనుగుణంగా..

నేటి విద్యా రంగం ఎన్నో మార్పులకు లోనవుతోంది. సాంకేతిక పరిజ్ఞానం, కొత్త బోధనా పద్ధతులు, పోటీ పరీక్షలు, మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయుల బాధ్యతలు మరింత పెరిగాయి. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా వారిలో సృజనాత్మకత, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన అవసరం ఏర్పడింది.

### ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలవాలి

ప్రభుత్వ పాఠశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్యకు ప్రధాన ఆధారంగా ఉన్నాయి. మౌలిక వసతుల కల్పన, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది నియామకం, డిజిటల్ విద్యా సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల భారాన్ని తగ్గించి, బోధనకు ఎక్కువ సమయం కేటాయించే అవకాశం కల్పించాలి.

### గురువుల గౌరవమే సమాజ ప్రగతికి బాట

**విద్యార్థి విజయాన్ని తన విజయంగా భావించే వ్యక్తి ఉపాధ్యాయుడు. గ్రామీణ ప్రాంతాల్లో పరిమిత వనరులతోనూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న ఎందరో గురువులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత.**

సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. విద్యార్థి జీవితానికి సరైన దిశానిర్దేశం చేసే గురువు అవసరం ఎప్పటికీ ఉంటుంది. గురువు చేతిలో తీర్చిదిద్దబడే ప్రతి విద్యార్థి.. రేపటి సమాజానికి ఒక శక్తిగా మారుతాడు. అందుకే గురువును గౌరవించడం అంటే భవిష్యత్తును గౌరవించడమే.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులను జ్ఞానవంతులుగా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ప్రతి గురువుకు శతకోటి వందనాలు.

# కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ వంటావార్పు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్, మాజీ జెడ్పీ చైర్పర్సన్ మంజు శ్రీ జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.రైతు రుణమాఫీ, వరికి రూ.500 బోనస్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర హామీలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. హామీలు అమలు చేసే వరకు దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133జయంతి

## - ముదిరాజ్ అధ్యక్షులు కృష్ణ.

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని బచారం గ్రామ పంచాయతీ లో కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాట సంగ్రామ యోధుడు హైదరాబాదు నగర మొట్టమొదటి మేయర్, ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు వివిధ కుల సంఘాల ప్రజా సంఘాల వ్యవస్థాపకుడు హైదరాబాద్ నగర నిర్మాత ఆ రోజుల్లోనే బడుగు బలహీన వర్గాల కొరకు పని చేసినటువంటి గొప్ప నాయకుడు త్యాగశీలి కొరివి కృష్ణ స్వామి 133వ జయంతి సందర్భంగా పాపన్నపేట మండలం భాచారం గ్రామంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పటేల్ రాకేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్ అధ్యక్షులు, పండుగ సాయన్న, సామాజిక సేవ సంస్థ కే శివన్న, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు రాజేష్, ముదిరాజ్ అనుప, జంగయ్య సత్యం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై భూపాల్ రెడ్డి ఫైర్..

మెదక్ (ప్రజా జ్యోతి)

పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో మూడవరోజు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై మహిళా సమరభేరి సభ ఏర్పాటు చేశారు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలు ఇచ్చి







అది అధికారంలోకి వచ్చి హామీలు మరిచి ప్రజలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీల్లో ఒక హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు ప్రతి మహిళకు నెలకు 2,500 తమన్న హామీ ఏమైంది విద్యార్థులకు స్కూటీలు ఇస్తామన్న మాట ఏమైంది కళ్యాణ లక్ష్మితో పాటు కులం బంగారం ఇస్తామన్న హామీ ఎక్కడ కళ్యాణ లక్ష్మి పథకాన్ని మొత్తానికి ఎగవేసి ప్రయత్నం చేస్తున్నారు వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు 2000 రూపాయలు పింఛన్లు పెంచుతామన్న హామీ ఏమైంది ఎన్నికల ముందు హామీల వర్షం తో అధికారంకు వచ్చాక మాటలా మాయజాలం మహిళ ఓట్లతో అధికారులను దక్కించుకొని అదే మహిళా సంక్షేమాన్ని విస్తరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతవరకు న్యాయమని భూపాల్ రెడ్డి గారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సర్పంచులు ఉపసర్పంచ్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి

## - అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.

మెదక్ (ప్రజా జ్యోతి)



వనదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవానీ మాత అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న పద్మ దేవేందర్‌రెడ్డికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని



ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి కృపతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పద్మ దేవేందర్‌రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, నాయకులు న్యాయవాది జీవన్ రావు ,మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్ గడ్డమీద.కృష్ణ గౌడ్ మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్,ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్ర విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మునిపల్లి సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి ):

సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం, కస్తూర్ గ్రామంలో గల శ్రీ వీరభద్ర విద్యాలయం పాఠశాలలో ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం బృందావనాన్ని తలపించేలా ఎంతో అందంగా ముస్తాబైంది. ఈ సందర్భంగా అమ్మాయిలు గోపికల వేషధారణలో, అబ్బాయిలు శ్రీకృష్ణ వేషధారణలో ఎంతో అందంగా తయారై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా చిన్నారుల చిన్న కృష్ణ వేషాలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల పాటలు, నృత్యాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు కూడా వేడుకలను చూసి తమ పిల్లల అందమైన వేషధారణలు, కార్యక్రమాలను చూసి ఎంతో ఆనందభరితులయ్యారు. పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమన్వయంతో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో వైభవంగా విజయవంతంగా నిర్వహించారు.



# ఘనంగా రాకేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ జన్మదిన వేడుకలను నారాయణఖేడ్‌లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి రాకేష్ షెట్కార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చరవాణి ద్వారా కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మేటి పురంజన్, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షుడు సాయిలు పటేల్, నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జ్ఞాన్ రెడ్డి, మానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షులు తాహిర్ అలీ, మాణిక్ రావు పటేల్, సర్పంచులు సంగమేశ పటేల్, చెన్ను పటేల్, శ్రీశైలం, రమేశ్, మారుతి పటేల్, విఠల్ రెడ్డి, పండరి, శివరాజ్, సుభాష్ చంద్రబోస్, నగేశ్, మాజీ సర్పంచ్ గంగయ్యాస్వామి, పెద్ద శంకరంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్, ఉపసర్పంచులు బస్వరాజ్, అనిల్, సాయి చరణ్, సాయి దిగ్వల్, దత్తు రెడ్డి, భూపాల్, విరేష్, కొండల్ రెడ్డి, మారుతి, సంజీవ్ పటేల్, అశోక్ రెడ్డి, జనార్ధన్, చందు పటేల్, నగేశ్, సురేశ్ నాయక్, జగన్, శేఖర్ రెడ్డి, ఏక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ

## - రామాయంపేట మున్సిపల్

**మెదక్ (ప్రజాజ్యోతి)**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటు వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చుని రామాయంపేట మున్సిపల్ అధికారులు ప్రజలకు సూచించారు. డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం 'డ్రై డే‌ఫ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఏ. రవీందర్, వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. మురికి కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇళ్లలో దోమలు, క్రిమికీటకాలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారానికి ఒకరోజు 'డ్రై డే' పాటించాలని అధికారులు సూచించారు. దోమలు, క్రిమికీటకాల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు పూల కుండీలు నీటి డబ్బాలు ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని తెలిపారు వారానికి ఒకరోజు ఇంటితో పాటు పరిసరాలను పూర్తిగా పరిశీలించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని అధికారులు సూచించారు దోమలు ఉత్పత్తికి అవకాశం లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని కోరారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని పేర్కొంటూ డ్రైడే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు మున్సిపల్ పరిధిలో పరిశుద్ధమైన ప్రత్యేక దృష్టి సారించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ నాగలక్ష్మి మున్సిపల్ జవాన్లు ప్రవీణ్ కృష్ణా శంకర్ ఇతర మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో తప్పులను సరిదిద్దే క్రమం





**మెదక్ (ప్రజా జ్యోతి)**

ఓటరు జాబితా యొక్క ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది మీరు సంతకం చేసిన ఫారం అందించి పరిశీలన తర్వాతే ఈ క్రింది అంశాలను గమనించాలి తప్పుడు దొరిన వారికి క్యూఆర్ కోడ్ తో నోటీసులు అందించడం జరిగింది . మెదక్ పట్టణంలోని 32 వార్డులలో ప్రతివాడుకు ఇంచుమించు 200 వరకు క్యూఆర్ కోడ్ తో ఉన్న అభ్యర్థులకు నోటీసులు అందించడం జరిగింది. వారికి కొందరికి మూడో తేదీ చివరి తేదీ కాగా కొందరికి 9వ తేదీ చివరి తేదీగా ప్రకటించడం జరిగింది. ఓటర్ అభ్యర్థికి అందించిన ఎనిమరేషన్ ఫామ్ లో వారు ఇచ్చిన సమాచారం ఏం తప్పుందో దాన్ని అండలైన్ చేస్తూ సరి చేసుకోవడానికి బ్యాంక్ పాస్బుక్ గాని పాస్పోర్టు గాని జాతీయ పౌరసరఫరాల పట్టిక గాని ఇతర అంశాలతో కూడినటువంటి జిరాక్స్ కాపీలు తీసుకొని వారి యొక్క వివరాలు మళ్లీ నింపి బిఎల్ఓ లోకి ఇవ్వాలని ఎన్నికల అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగింది. కావున ప్రతి వార్డులలో కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మరియు బిఎల్ఓ అధికారులు ఒకచోట గుమిగూడి వాటిని పరిశీలించడం జరుగుతుంది . ఇకనైనా తప్పులు దొరలకుండా సమాచారాన్ని ఎన్నికల అధికారులకు అందించాలని ఎన్నికల అధికారులు కోరడం జరిగింది.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ప్రకటన

**మెదక్ (ప్రజాజ్యోతి)**

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం మెదక్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు సెప్టెంబర్ ఐదవ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని ఉత్తమమైన ఉపాధ్యాయులను ఎన్నిక చేసి పత్రికా ప్రకటనగా విడుదల చేయడం జరిగింది . ఇందులో భాగంగా 52 మందిని జిల్లాలో వివిధ పాఠశాలల నుండి ఎంచుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రకటించడం జరిగింది. గురుపూజోత్సవమును పురస్కరించుకొని ఐదో తేదీ నాడు జిల్లా కేంద్రము మెదక్ లోని కలెక్టరేట్ ఆడిటోరియం నందు ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతులమీదుగా జిల్లాస్థాయి పురస్కారములను అందజేస్తూ సన్మానించుటకు నిర్ణయించినది కావున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడిన వారు ఎంపిక కాబడిన వారు ఇట్టి కార్యక్రమమునకు తప్పకుండా ఉదయం పది గంటల వరకు హాజరు కాగలరని కోరనైనది.

# పచ్చగుట్టపై ఘనంగా జన్మాష్టమి వేడుకలు



మెదక్ (ప్రజాజ్యోతి)

స్వామి వారిని దర్శించుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

శ్రీకృష్ణుని జీవితములో కొన్ని ముఖ్య ఘట్టాలు. ఈ క్రింది వయస్సులో జరిగాయి.

మన్ను తినడం --- 2 సంవలు
విశ్వరూప దర్శనం --- 2సంవలు
యమళార్జున భంజనం -- 3 సంవలు
బృందావన గమనము -- 3 సంవలు
వత్సాసుర, బకాసురుల వధ---4 సం లు
(అఘాసుర ) అజగర వధ-- 5సంవలు
బ్రహ్మ పరాభవం --6 సంవలు
ధేనుకాసుర వధ --6 సంవలు
కాళీయమర్దనం--6 సంవలు
దావాగ్ని భక్షణం-- 7సంవలు
ప్రలంబాసుర వధ-- 7సంవలు
గోపికా వస్త్రాపహరణం--7సంవలు
ముని భార్యలను అనుగ్రహించడం--7సంవలు
గోవర్ధనోద్ధరణం-- 8సంవలు
నందుని వరుణ నగరం నుండి లేవడం-- 8సంవలు
రాసక్రీడలు-- 8సంవల
వృషభాసుర వధ--9సంవలు
కేశి, వ్యోమాసుర వధ--9సంవలు
అక్రూరునికి విశ్వరూప దర్శనం , కంస వధ --10సంవలు
సాందీపని వద్ద విద్యాభ్యాసం--12సంవలు
భ్రమర గీతలు-- 13 సం ॥ లు
పాండవులు హస్తినకు వచ్చుట--14సంవలు
అక్రూరుడు హస్తినకు వెళ్ళి వచ్చుట--16సంవలు
జరాసంధుని దండయాత్రలు (17 సార్లు)--13 నుండి22సంవలు
ద్వారకా నిర్మాణం,
కాలయవన వధ-- 22సంవలు
రుక్మిణీ కళ్యాణం-- 23సంవలు
పాండవుల వారణావత గమనం--27సంవలు
జాంబవతీ పరిణయం--28సంవలు సత్యభామా పరిణయం--28 సంవలు
సత్రాజిత్తు మరణం--29-30 సంవలు
కృష్ణుడు హిమాలయాల్లో శివుని గూర్చి--31-42 సంవలు (12 సం ॥ లు తపస్సు చేయడం)
ద్రౌపదీ స్వయంవరం-- 43 సంవలు
కృష్ణుడు మిగిలిన ఐదుగురు భార్యలను వివాహమాడడం--44 నుండి 18 సంవలు
పాండవులు ద్రౌపదితో హస్తినాపురికి వచ్చారు --44 సం ॥ లు

5 సం హస్తినాపురంలో ఉన్న తరువాత కృష్ణుని సన్నిధిలో అర్థరాజ్యం వచ్చింది-- 44 నుండి 48 సంవత్సరాలు.

ఇంద్రప్రస్త నిర్మాణం-- 49 సంవలు
పాండవులు ఇంద్రప్రసంలో ఉన్నది ( 23 సం లు )-- 50 నుండి 72 సం లు
అర్జునుని తీర్థయాత్ర--54 నుండి 65 సం ॥ లు
ఖాండవ వన దహనము--66 సంవలు
మయ సభ-- 68 సంవలు
రాజసూయారంభం--71 సంవలు
రాజసూయం-- 72సం ॥ లు
ద్యూతం-- 74 సం ॥ లు
అరణ్యవాసం-- 75 నుండి 86 సం ॥ లు
అజ్ఞాతవాసం--- 87 సం ॥ లు
ఉత్తర కళ్యాణం--88 సంవలు
యుద్ధ ప్రయత్నం గీతాగానం ( కీ పూ 3139 )--89 సంవలు
ధర్మరాజు పట్టాభిషేకం-- 90 సంవలు
ధృతరాష్ట్రుని నిర్యాణం--105 సం ॥ లు

కృష్ణ నిర్యాణం-- 126 సంవలు

పాండవులు స్వర్గారోహణం-- 127 సం ॥ లు



ర్రిరిరి శ్రీ కృష్ణ శరణం మమః రిర్రిరిరి

రిరి లోకాస్సమస్తాః సుఖినో భవన్తు రిరి
రిరి మ్గళమ్ మహాత్ రిరి
సర్వం శ్రీకృష్ణార్పణమస్తు

హవేలీ ఘనాపూర్ మండల్ శాలిపేట గ్రామం శివారులోని పచ్చగుట్టపై శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు బొగడ భూపతిపూర్ శాలిపేట గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం గ్రామస్తులు తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు వీరి వెంట మాజీ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మణిక్ రెడ్డి నాయకులు సతీష్ రావు రాధా కిషన్ రాజేశ్వరరావు లక్ష్మీపతి గుండాల వినోద్ కుమార్ కాసాల సంతోష్ రెడ్డి పవన్ కుమార్ చంద్రమోహన్ గౌడ్ గంజి నవీన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల విజయోత్సాహ ర్యాలీలో పాల్గొన్నా

## - మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

జహీరాబాద్, సెప్టెంబర్ 04 ( ప్రజా జ్యోతి న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా,జహీరాబాద్ పట్టణంలోని శుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మొదలుకొని భారత రత్న డా॥బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడి నుండి కుమార్ హోటల్ మీదుగా కరెంట్ ఆఫీస్ వరకు మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం డా॥ఏ. చంద్రశేఖర్ ఈ భారీ ర్యాలీ లో పాల్గొని కాంగ్రెస్ నాయకు లకు, కార్యకర్తలకు, అభిమానులకు మరింత ఉత్సాహాన్ని అందించారు. అనంతరం డా॥ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ వెయ్యి 1000 రోజులలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఏ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరా మహిళ శక్తి ద్వారా డ్వాక్రా మహిళ లకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ పంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు వస్తున్నారు,ఇంకా రాబోయే రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సుపరిపాలనను ప్రతిబింబిం చేలా ఈ ర్యాలీ ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్, అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, సువర్ణ -మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, పవన్ రాథోడ్, పట్టణ అధ్యక్షులు ముజాఫ్ఫార్ హుస్సేన్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, తాజా మాజీ మండల పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ హామీలపై మాసాయిపేటలో బీఆర్ఎస్ సమరభేరి..

# ప్రభుత్వంపై నేతల ఫైర్

- హామీలు ఇచ్చారు,అధికారంలోకి వచ్చారు,ప్రజలను మరిచారు
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో హామీల అమలేది?
- రైతులు, మహిళలు, వృద్ధులకు, యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 04:**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపిస్తూ శుక్రవారం మాసాయిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, దేవి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నేతలు తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును పక్కన పెట్టిందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు కనిపించే స్థాయిలో అభివృద్ధి లేదని విమర్శించారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు తులం బంగారం, రైతుబంధు, రైతుబీమా, మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం ఏమేరకు అమలు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మహిళలు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రానికి ఏం చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు లెక్క చెప్పాలి అని సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.హామీలను అమలు చేయకుంటే ప్రజల తరఫున ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్, మాసాయిపేట మాజీ సర్పంచ్ నాగరాజు, మన్సూర్, కోదండ కృష్ణగౌడ్, అశోక్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, శాకారం శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రామాగౌడ్ తదితరులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ డిమాండ్

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.. పెండింగ్ వేతనాలు చెల్లించాలి





**వట్పల్లి, సెప్టెంబర్ 04, (ప్రజాజ్యోతి):**

గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ వట్టిపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో విధుల నుంచి తొలగించిన జీపీ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు విధి నిర్వహణలో అవసరమైన మాస్కులు, బూట్లు, చేతి తొడుగులు, దుస్తులు, నిత్యావసర రక్షణ సామగ్రి అందించాలని అన్నారు. అలాగే ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సౌకర్యాలను ప్రతి కార్మికుడికి కల్పించాలని డిమాండ్ చేశారు.కొత్త పాలకవర్గాలు ఏర్పడిన తర్వాత కొన్ని గ్రామాల్లో రాజకీయ కారణాలతో కార్మికులను తొలగించడం సరికాదన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని మహేష్ హెచ్చరించారు.కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు భీమయ్య, నాయకులు గమ్మినాయక్, బాలయ్య, రాజయ్య, కాజా, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా ముదిరాజ్ సమాజం

## - చదువు.. చైతన్యం.. నాయకత్వమే అభివృద్ధికి మార్గం

## - యువత భవిష్యత్‌పై దృష్టి సారించాలి : ఆగం పాండు ముదిరాజ్





**అందోలు, సెప్టెంబర్ 04, (ప్రజాజ్యోతి):**


కాలం మారుతున్న కొద్దీ సమాజాలు కూడా తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు ఆగం పాండు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సపాన్ దేవ్ అన్నారు. రాబోయే తరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని విద్య, సామాజిక చైతన్యం, నాయకత్వ లక్షణాలకు ముదిరాజ్ కుటుంబాలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అందోలు మండలం నాదులాపూర్‌లో ముదిరాజ్ సామాజిక చైతన్య అధ్యక్షులు బానిస నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ పితామహులు కొరివి కృష్ణస్వామి 133వ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ గత తరాల కష్టాలు, పోరాటాలను గుర్తు చేసుకుంటూనే భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లలకు ఉన్నత విద్య అందించడం ప్రతి కుటుంబం తొలి బాధ్యతగా తీసుకోవాలని, విద్య ద్వారానే సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.యువత కేవలం ఒక రంగానికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, ప్రజాసేవ, రాజకీయాలు తదితర రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటూ అర్హత, సామర్థ్యం ఆధారంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.సమాజ అభివృద్ధికి ఐక్యత కీలకమని, ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహించే సంస్కృతి పెరగాలని నాయకులు అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లల చదువుకు సహకరించడం, యువతకు మార్గదర్శకత్వం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.కొరివి కృష్ణస్వామి జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఆయన సేవలను నేటి తరానికి పరిచయం చేసే ప్రయత్నంగా చూడాలని అన్నారు. గ్రామస్థులు కోరిన వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి అందించినట్లు ఆగం పాండు తెలిపారు. గ్రామంలో నిర్మించనున్న పోచమ్మ తల్లి దేవాలయానికి రూ.2 లక్షల విరాళం అందించనున్నట్లు ప్రకటించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టప్ప కుమార్ ముదిరాజ్, జిల్లా నాయకులు కృష్ణ, గ్రామ సర్పంచ్ అనిత రమేష్, ఉపసర్పంచ్ నర్సింలు, చౌటకూర్ మాజీ సర్పంచ్ జనార్ధన్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెన్నయ్యతో పాటు సంఘం నాయకులు నర్సింలు, చెన్నయ్య, ఆంజనేయులు, సత్యనారాయణ, లక్ష్మయ్య, గోపాల్, పాండు, మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్ మండలం నుంచి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

## - జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు2026కు సురేష్, షఫియుద్దీన్, ఠాకూర్ శివ భార్గవ్ సింగ్ ఎంపిక

**కల్హేర్: 5.సెప్టెంబర్. ప్రజా జ్యోతి.**







సంగారెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు2026కు కల్హేర్ మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మాసన్పల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు, కల్హేర్ మండల విద్యాధికారి (ఎంఈవో) బి. సురేష్, అదే పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షఫియుద్దీన్, రాపర్తి ఎంపీయూపీఎస్‌లో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న ఠాకూర్ శివ భార్గవ్ సింగ్ ఈ అవార్డులకు ఎంపికయ్యారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తించి వీరిని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. వీరి ఎంపిక పట్ల మండల, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

### మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..!

కల్హేర్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్హేర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను విద్యాశాఖ ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, ప్రైవేట్ పాఠశాలల నుంచి పలువురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు.మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా బి. సురేష్ (హెచ్‌ఎం, మాసన్పల్లి), జి. జగన్ మోహన్ రెడ్డి (హెచ్‌ఎం), ఎస్. వాణిశ్రీ (ఎస్‌ఏ), ఎల్. రాములు (ఎస్‌ఏ), ఇ. రాజు (ఎస్జీటీ), డి. లక్ష్మి ప్రియ (ఎస్జీటీ, ఇందిరానగర్), కె. రాజేష్ (జేఎల్, కల్హేర్ జూనియర్ కళాశాల) ఎంపికయ్యారు.అలాగే ప్రైవేట్ పాఠశాలల విభాగంలో జి. వెంకటేశం, డి. శివకుమార్‌లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు విద్యాశాఖ వెల్లడించింది. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# గ్రామీణ ప్రజల రాకపోకలకు కొత్త ఊపిరి

## పలు గ్రామాలు, తండాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం





**అందోల్, సెప్టెంబర్ 4, (ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. గ్రామపంచాయతీ పాలకవర్గాల చొరవతో పలు గ్రామాలు, తండాలను కలుపుతూ ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం, పుల్కల్ మండలంలోని హన్యా నాయక్ తండా పరిధిలోని సంగ్య నాయక్ తండా, తావుర్య తండా, విట్టల్ నాయక్ తండా, లాల్‌సింగ్ నాయక్ తండా, లక్ష్మీసాగర్, ఉమ్లా తండా, కొండారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు ఈ బస్సు సేవలు ప్రయోజనం చేకూర్చనున్నాయి.విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు విధులకు హాజరయ్యేందుకు, గ్రామీణ ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు చేరుకునేందుకు రవాణా సౌకర్యం కీలకంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఆర్టీసీ అధికారులను కలిసి బస్సు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశాయి. స్పందించిన ఆర్టీసీ ప్రాంతీయ, డిపో అధికారులు బస్సు సౌకర్యాన్ని మంజూరు చేయడంతో గ్రామస్తుల కష్టాలు కొంతమేర తీరనున్నాయి.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం బొమ్మరెడ్డిగూడెంలో బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు సేవలను బొమ్మరెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్ నాయక్, హన్యా నాయక్ తండా సర్పంచ్ కవిత సేనాపతి ప్రారంభించారు. జోగిపేటలక్ష్మీసాగర్‌బొమ్మరెడ్డిగూడెంసంగారెడ్డి, అలాగే సంగారెడ్డి చౌటకూర్ బొమ్మరెడ్డి గూడెంలక్ష్మీసాగర్‌జోగిపేట మార్గాల్లో ఉదయం, సాయంత్రం బస్సు రాకపోకలు సాగనున్నాయి. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు ప్రయాణ భారం, సమయం తగ్గడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీ గోపాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, విశ్రాంత వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గోవిందరావు, ఎక్సైజ్ గోపాల్, మాజీ సర్పంచ్‌లు మమత రఘునాయక్, శివరాం, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, జీవవైవిధ్య కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

---

# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే

### - ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

### - ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్

### - రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు





**నారాయణఖేడ్, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి:**

విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు అందరూ ఆహ్వానితులే అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓంప్రకాష్ అన్నారు. ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పూలే మార్ట్, మహిళా ప్రాంగణం, బైపాస్ రోడ్, జైత్ర ఆసుపత్రి పైభాగంలో నిర్వహించనున్న విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా హక్కు చట్టం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, విద్యావేత్తలు హాజరై వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. విద్యార్థుల హక్కులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఈ సదస్సు మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యారంగంపై ఆసక్తి గల వారు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, ఉపాధ్యాయులు కాశినాథ్, ఏసప్ప, సర్దార్, పాండురంగారెడ్డి, శివరాం నాయక్, సంతోష్, రవి, పండరీ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ ఈరోజే




**మెదక్ (ప్రజాజ్యోతి)**

**ఆవిర్భావం - కార్యాచరణ**

1.లక్ష్యం

ఆనాటి శ్రీకృష్ణాష్టమి (29/8/1964) విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావ సమయంలో ప్రకటన

"ఈ ప్రపంచం క్రైస్తవ, ఇస్లాం , కమ్యూనిస్ట్ గా విభజించబడింది.

ఎంతో ఉన్నతంగా ఉన్న హిందూ సమాజాన్ని ఆహారంగా భుజించేందుకు అవి అన్నీ చూస్తున్నాయి.

ఈ మూడింటి యొక్క కీడుల నుంచి హిందూ ప్రపంచాన్ని రక్షించడానికి ఈ కాలంలో సంఘర్షణ అవసరం అని భావించి, నిర్వహించాలి."

2.కార్యాచరణ – పోలిక

తదనుగుణంగా, ఈ అరవైరెండు సంవత్సరాలలో

ఒక నది, బిందువులతో ప్రారంభమై,

అన్నిటినీ కలుపుకుంటూ,

ఆనకట్టల ద్వారా బహుళార్థసాధకంగా మేలుచేస్తూ,

ఆగిపోకుండా నిరంతరమూ ప్రవహిస్తూ సముద్రాన్నిచేరే లక్ష్యాన్ని నెరవేర్చేటట్లు,

విశ్వ హిందూ పరిషత్ కూడా, సమాజంలో జీవనదివలె ప్రవహిస్తోంది.

అంతేకాక, పరిషత్

– వటవృక్ష చిహ్నాన్ని కలిగియుండి,

– నీడనిచ్చే విరాట్ స్వరూపాన్ని ఊడలతో సహా తయారుచేయగలిగింది.

– ధర్మోరక్షతి రక్షితః అనే నినాదం తో ముందుకు వెడుతోంది.

3.ప్రమాదాలు

నదులకి గండి కొట్టే ప్రయత్నాలు చేయడం జరగదుకానీ,

పరిషత్ అనే నదీ ప్రవాహానికి,

మొదటినుండీ, షష్టిపూర్తి జరుపుకున్న ఈ అరవైరెండు సంవత్సరాలలో,

వి/స్వపక్షీయులు ఎన్ని గండ్లు కొడుతున్నా,

వాటిని పూడ్చుకొంటూ, ప్రవాహం సరైన దిశలో నడుస్తోంది.

4.భగీరథ ప్రయత్నం

అ) గంగ తీసుకురావడానికి ప్రయత్నం మొదలుపెట్టిన భగీరథునివలె,

ప.పూ. గోళ్వల్కర్, స్వామి చిన్మయానంద మొదలగు భగీరథునివంటి తపస్వులతో

విశ్వ హిందూ పరిషత్ ప్రారంభించబడి,

తరాలు మారినా,

ఆ) భగీరథుడు ప్రవాహాన్ని పాతాళానికి తీసుకువెళ్ళడంలో మార్గమధ్యంలో

– జహ్ను మహర్షి త్రాగివేయగా, విడుదల చేయడంవంటి అన్ని అవరోధాలూ అధిగమించి, గంగను పాతాళానికి తీసుకువెళ్ళే లక్ష్యాన్ని నెరవేర్చినట్లు,

పరిషత్ కూడా,

ఉదాహరణగా, అయోధ్య రామజన్మభూమి విషయమై,

– నిషేధాలవంటి అడ్డంకులన్నీ తట్టుకొంటూ, అధిగమించి,

నిలదొక్కుకొని,

భవ్యమైన రామమందిరం నిర్మించుకుని,

– హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూ,

– విరాట్ స్వరూపాన్ని పొందడంలో

ఈ అరవై సంవత్సరాలలో

గణనీయమైన అభివృద్ధి సాధించి, పురోగమిస్తోంది కదా!

5.కృష్ణాష్టమి

ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే – అని చెప్పిన కృష్ణ పరమాత్మ అవతరించిన కృష్ణాష్టమినాడు ప్రారంభించబడింది.

అర్జునుడికి విశ్వరూపం చూపించినది కృష్ణుడు.

కలౌ సంఘశక్తి కాబట్టి, మనమందరమూ కలసి, ధర్మరక్షణకై నడుంబిగించి, కార్యాన్ని సాధించే ఉద్దేశంతో ఆ విధంగా జరిగింది.

విరాట్ సమాజం కృష్ణరూపమే అన్న విధంగా, పరిషత్

"హిందూ సమాజమంతా ఆ విరాట్ రూపమే!" అనుకుంటూ,

అనుకున్న లక్ష్యాన్ని సాధించే ఫలితాలు చూపెడుతోంది.

6.మన కర్తవ్యం

హిందువులైన మనమంతా, ఈ "విశ్వ హిందూ పరిషత్" ప్రవాహంలో కలిసి, పునీతులవుతూ,

"హిందూ గంగా" ప్రవాహాన్ని శాశ్వత "అవిచ్ఛిన్న" ప్రవాహంగా నిలబెట్టడానికి ఉద్యమిద్దాం.

ఆవిధంగా, మనం మాతృభూమి ఋణం తీర్చుకొందాం.

## సంగారెడ్డిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**


పట్టణంలోని గణేష్‌నగర్‌లో వెలసిన శ్రీకృష్ణ మందిరం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది. జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. మందిరానికి విచ్చేస్తున్న భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు బారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొని శ్రీకృష్ణ భగవానునికి పూజలు చేసి ఆశీస్సులు అందుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణలతో సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.











# నాదులాపూర్‌లో నందగోపాలుడి సందడి

## - చిన్నారుల కోలాటం ప్రత్యేక ఆకర్షణ

## - కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు



**అందోల్, సెప్టెంబర్04, (ప్రజా జ్యోతి):**

అందోల్ మండలం నాదులాపూర్ గ్రామంలో సాయంత్రం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామంలో నిర్వహించే ఈ సాంస్కృతిక వేడుకలు ఈసారి కూడా గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారుల కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల దుస్తుల్లో చిన్నారులు ఉత్సాహంగా కోలాటం ఆడుతూ సందడి చేయడంతో పెద్దలు, మహిళలు, యువత ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల ఆటపాటలు, సంప్రదాయ వేషధారణలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.



### ఆకట్టుకున్న ఉట్టి కొట్టే వేడుక

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చెట్టుకు వేలాడదీసిన ఉట్టిని కొట్టేందుకు చిన్నారులు, యువకులు ఉత్సాహంగా ప్రయత్నించగా, చుట్టూ చేరిన గ్రామస్తులు కేరింతలు కొడుతూ వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో సందడి నెలకొంది.

### సంప్రదాయాలను కొనసాగిస్తూ..

ఆధునిక కాలంలోనూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహించడం ద్వారా సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు పరిచయం చేస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులను వేడుకల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా వారిలో మన సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు.

నాదులాపూర్‌లో జరిగిన జన్మాష్టమి వేడుకలు భక్తి, ఆనందం, సాంస్కృతిక వైభవం కలగలిసిన పండుగగా నిలిచాయి. చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణలు, కోలాటం, ఉట్టి కొట్టే వేడుకలు గ్రామస్తులను అలరించాయి.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ తట్టుకోలేరు

## - హరీశ్ రావు, కేటీఆర్ సభలో అడుగుపెడితే మంత్రులకు ముచ్చెమటలు

## - వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

## - హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మీూ చింత ప్రభాకర్










**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నోోమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీల అమలులో "మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడప దాటడం లేదు" అన్న చందంగా వ్యవహరిస్తోందని మీూ చింత ప్రభాకర్ విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన ధర్నా నిర్వహించింది.

### కేసీఆర్ వస్తే రేవంత్‌కు తట్టుకోలేరు..

అసెంబ్లీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడుగుపెడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేని పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ చింత ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్ సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటేనే ముఖ్యమంత్రి, మంత్రులు "నోట్లో నాలుక లేనట్టుగా.. సమాధానం కోసం తడబడుతున్నారని" ఎద్దేవా చేశారు."చెప్పేది శ్రీరంగనీతులు.. చేసేది తలకిందుల పనులు" అన్నట్టుగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.

### వృద్ధులకు రూ.4,000 పింఛన్ హామీ ఏమైంది?

ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు రూ.4,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వృద్ధులను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు."మాట ఇచ్చి మడమ తిప్పడం ప్రజలకు ఆమోదయోగ్యం కాదు.." అని పేర్కొంటూ, వృద్ధులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### మహిళలకు రూ.2,500 ఎక్కడ?

మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు.మహిళలకు నెలనెలా రూ.2,500 అందిస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు."ఆడబిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. ఆడబిడ్డలకే ఇచ్చిన మాటను మరిచిపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని హెచ్చరించారు.

### వికలాంగులకు రూ.6,000 పింఛన్ హామీ ఏమైంది?

వికలాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ హామీని అమలు చేయకుండా వికలాంగులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాటా?

"ఎద్దు పోయిన తర్వాత గోతులు తవ్వినట్టుగా.. అధికారంలోకి వచ్చాక హామీలను పక్కన పెట్టడం సరికాదు" అని విమర్శించారు.వృద్ధులు, మహిళలు, వికలాంగులు కాంగ్రెస్‌పై నమ్మకంతో ఓటు వేశారని, ఇప్పుడు అదే ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

### "హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు"

వృద్ధులకు రూ.4,000 పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వికలాంగులకు రూ.6,000 పింఛన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎచీ+హాం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, జుబేదా, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## - భజన చేస్తూ ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద గల రామ్ నగర్ రామ్ మందిర్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని రామ్ మందిర్ పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ మందిర్ ఆవరణలోని శ్రీకృష్ణుడి ఆలయంలో విగ్రహాన్ని ఊయలలో ఉంచి నిర్వహించిన డోలారోహణం కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామ్ మందిర్ పురవీధుల్లో భజనలు, కోలాటాలతో 12 ఉట్టి కుండలతో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సందడి నడుమ సాగిన ఈ ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ కమాన్ వద్ద సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా ఉట్టి కొట్టి భక్తులను ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో రామ్ మందిర్ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

